# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

సోమవారం 14 ఏప్రిల్ 2025 పేజీలు 8


## అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకుపోయేది ఓన్లీ మోడీ మాత్రమే



కరీంనగర్ పెన్ పవర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచణలను ముందుకు తీసుకుపోయేది కేవలం ప్రధాని మోడీ మాత్రమేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నేపథ్యంలో ఆదివారం (ఏప్రిల్ 13) కరీంనగర్‌లో బీజేపీ బైక్ ర్యాలీ నిర్వహించింది.

-3 లో




లిఫ్ట్ గుంతలో మృతుని డెడ్‌బాడీ..

# బిల్డర్ నిర్లక్ష్యమే..! డాక్టర్ ప్రాణాలు తీసింది..!

## బాల్ కోసం వెళ్ళి 'లిఫ్ట్' కిందపడి డాక్టర్ అక్బర్ పాటిల్ దుర్మరణం..

- శ్రీకృష్ణానగర్ కాలనీలోని శ్రీసాయి మణికంఠ అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో ప్రమాద ఘటన..
- సంఘటన చోటుచేసుకున్న అపార్ట్‌మెంట్ వద్ద ఉద్రిక్తతలు..
- బిల్డర్ కృష్ణారెడ్డి రావాలని మృతుని బంధువుల డిమాండ్..



లిఫ్ట్ ప్రమాదంలో మృతిచెందిన డాక్టర్ అక్బర్ పాటిల్..ఫైల్‌ఫోటో..

- సూరారం పోలీస్ స్టేషన్ పరిధి శ్రీకృష్ణానగర్ తిరుల ఎన్‌క్లేవ్‌లోని అపార్ట్‌మెంట్..
- లిఫ్ట్ కిందపడిన బాల్ కోసం వెళ్ళి, బలైన యువ డాక్టర్ అక్బర్ పాటిల్..
- లిఫ్ట్ నలుమూలా భద్రతా చర్యలు చేపట్టకుండా బిల్డర్ కృష్ణారెడ్డి నిర్లక్ష్యం..
- బిల్డర్ కృష్ణారెడ్డి వచ్చేవరకు డెడ్‌బాడీని తీయొద్దని బాధితులు బైటాయింపు..
- ఎలాంటి సంఘటనలు జరుగకుండా భారీగా మోహరించిన పోలీసులు..
- ప్రమాద ఘటన తెలుసుకున్న బిల్డర్ కృష్ణారెడ్డి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసిన పరార్..



ప్రమాదం చోటు చేసుకున్న అపార్ట్‌మెంట్ సెల్లార్..

-2లో

## రంగారెడ్డి జిల్లా బార్ కౌన్సిల్.. కార్యవర్గ సభ్యురాలిగా గిరిజన ఆణిముత్యం..

### సూర్యాపేట జిల్లాకి చెందిన మహిళా న్యాయవాది ధారావత్ జ్యోతి..

- బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఎన్నికల్లో గెలుపొందిన మహిళా అడ్వకేట్..
- పోటీలో 17 మంది అభ్యర్థులు ఉండగా మహిళా అడ్వకేట్ జ్యోతికి అత్యధిక ఓట్లు..
- తన గెలుపుకు సహకరించిన సహచరులకు కృతజ్ఞతలు తెలిపిన జ్యోతి..
- ధారావత్ జ్యోతికి న్యాయవాది వద్దోజు జగన్ అభినందనలు తెలిపారు..



ధారావత్ జ్యోతి.. రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ కౌన్సిల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యురాలు..

-3 లో

## నాకు మంత్రి పదవి పక్కా... కానీ కొందరు...!

- త్వరలో తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పదవి గ్యారంటీ అంటూ ప్రచారం
- జానారెడ్డి వంటి సీనియర్లు ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం తెలిపినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో, కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి దక్కడం పక్కా అని, ఆ మేరకు పార్టీ హామీ ఇచ్చిం దని తెలిపారు. అయితే, కొందరు కావా లనే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపిం చారు. ఈ సందర్భంగా ఆయన మాజీ మంత్రి జానారెడ్డి పేరును ప్రస్తావించారు. ధర్మరాజులా వ్యవహరించాల్సిన జానా రెడ్డి వంటి సీనియర్ నేతలు ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. జా నారెడ్డి 30 ఏళ్లు మంత్రిగా పనిచేశారని... కానీ రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు పదవులు ఇవ్వాలని ఆయనకు ఇప్పుడు గుర్తుకు వచ్చిందా?

అని రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నకు మంత్రి పదవి ఉందని, తమ్ముడికి మంత్రి పదవి ఇవ్వకూడదా? అని ప్రశ్నించారు. తాను పదవుల కోసం ఎవరి వద్ద యాచించనని, మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది కాదని అన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.



లిఫ్ట్ గుంతలో మృతుని డెడ్‌బాడీ..

# బిల్డర్ నిర్లక్ష్యమే..! డాక్టర్ ప్రాణాలు తీసింది..!

## బాల్ కోసం వెళ్ళి 'లిఫ్ట్' కిందపడి డాక్టర్ అక్బర్ పాటిల్ దుర్మరణం..

- శ్రీకృష్ణానగర్ కాలనీలోని శ్రీసాయి మణికంఠ అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో ప్రమాద ఘటన..
- సంఘటన చోటుచేసుకున్న అపార్ట్‌మెంట్ వద్ద ఉద్రిక్తతలు..
- బిల్డర్ కృష్ణారెడ్డి రావాలని మృతుని బంధువుల డిమాండ్..



లిఫ్ట్ ప్రమాదంలో మృతిచెందిన డాక్టర్ అక్బర్ పాటిల్..ఫైల్‌ఫోటో..



ప్రమాదం చోటు చేసుకున్న అపార్ట్‌మెంట్ సెల్లార్..

- సూరారం పోలీస్ స్టేషన్ పరిధి శ్రీకృష్ణానగర్ తిరుల ఎన్‌క్లేవ్‌లోని అపార్ట్‌మెంట్..
- లిఫ్ట్ కిందపడిన బాల్ కోసం వెళ్ళి, బలైన యువ డాక్టర్ అక్బర్ పాటిల్..
- లిఫ్ట్ నలుమూలా భద్రతా చర్యలు చేపట్టకుండా బిల్డర్ కృష్ణారెడ్డి నిర్లక్ష్యం..
- బిల్డర్ కృష్ణారెడ్డి వచ్చేవరకు డెడ్‌బాడీని తీయొద్దని బాధితులు బైటాయింపు..
- ఎలాంటి సంఘటనలు జరుగకుండా భారీగా మోహరించిన పోలీసులు..
- ప్రమాద ఘటన తెలుసుకున్న బిల్డర్ కృష్ణారెడ్డి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసిన పరార్..




ప్రమాదం జరిగిన అపార్ట్‌మెంట్..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఏప్రిల్ 13** బిల్డర్ నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణాన్ని బలి తసుకుంది.. అట్టహాసంగా హైటెక్ హంగులతో, రంగురంగుల ఎలివేషన్‌తో నిర్మించిన అపార్ట్‌మెంట్‌కి.. కూకట్‌పల్లి జోనల్ పర్మిషన్‌తో సెల్లార్, పార్కింగ్‌తో, ఐదంతస్తులు నిర్మించారు.. సంబంధిత అపార్ట్‌మెంట్‌లో ముందుగా ఫ్లాట్‌లు కొనుగోలు చేసిన సుమారు ఆరు కుటుంబాలు నివాసం ఉంటున్నారు.. అందులో మృతుడు డాక్టర్ అక్బర్ పాటిల్ కూడా మొదటి అంతస్తులో ఉంటున్నారు.. సూరారం పోలీస్ స్టేషన్ పరిధి శ్రీకృష్ణానగర్ కాలనీలోని, శ్రీసాయి మణికంఠ రెసిడెన్సీలో జరిగిన ఈ ప్రమాద సంఘటనతో అపార్ట్‌మెంట్ వద్ద తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.. అయితే ఆదివారం సెలవుదినం కావడంతో..! మృతుడు డాక్టర్ అక్బర్ పాటిల్ ఇంటివద్దనే ఉన్నాడు.. సెల్లార్ లిఫ్ట్ గుంతలో నలువైపులా పిల్లలు పెద్దలు దూరే విధంగా ఉన్నాయి.. నిజానికి సంబంధిత అపార్ట్‌మెంట్ బిల్డర్ గ్రిల్‌తో కానీ, గ్లాస్‌తో కానీ మూసివేయాలి.. బిల్డర్ చేసిన ఆ చిన్న పొరపాటు ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నది.. సెల్లార్‌లోని లిఫ్ట్ గుంతలో బాల్ పడిందని, మృతుడు డాక్టర్ అక్బర్ పాటిల్ తొంగి చూడటంతో ..! అదే సమయంలో పైనుండి లిఫ్ట్‌ను ఆన్ చేశారు.. లిఫ్ట్ బరువుకు సంబంధించిన ఐరన్ తలను నుజ్జునుజ్జు చేస్తూ వెళ్ళడంతో ఆ యువ డాక్టర్ అక్కడికక్కడే మృతిచెందాడు..

## బాధితుల బంధువులు ఆందోళన..

లిఫ్ట్ కింద పడిన డాక్టర్ అక్బర్ పాటిల్ మృతితో బంధువులు, అపార్ట్‌మెంట్ వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్నారు.. బిల్డర్ కృష్ణారెడ్డి ఈ ప్రమాదానికి సమాధానం చెప్పాలని, ఘటనా స్ధలానికి వచ్చేవరకు డెడ్‌బాడీని తరలించే ప్రసక్తే లేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు.. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది.. డెడ్‌బాడీతో సూరారం ఎక్స్ రోడ్డులో బాధితులు ధర్నా చేపట్టారు..! పోలీసులు నచ్చజెప్పడంతో.. అక్కడనుండి వెళ్ళి అపార్ట్‌మెంట్ వద్ద బైటాయించారు.. ఎలాంటి గొడవలు చోటు చేసుకోకుండా, పోలీసులు కూడా భారీ సంఖ్యలో మోహరించారు.. దీంతో బిల్డర్‌పై కేసుకు నమోదుకు బాధితులు డిమాండ్ చేయగా, పోలీసులు కేసు నమోదుకు సిద్ధమైనట్లు సమాచారం.. డెడ్‌బాడీని పోస్టుమార్టం కోసం గాంధీకి తరలించేందుకు రాత్రి ఎంత ప్రయత్నించినా, బాధితులు అడ్డుపడినట్లు సమాచారం..



మృతుని డెడ్‌బాడీతో బాధితులు బైటాయించి ధర్నా..



# రంగారెడ్డి జిల్లా బార్ కౌన్సిల్.. కార్యవర్గ సభ్యురాలిగా గిరిజన ఆణిముత్యం..

## సూర్యాపేట జిల్లాకి చెందిన మహిళా న్యాయవాది ధారావత్ జ్యోతి..

- బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఎన్నికల్లో గెలుపొందిన మహిళా అడ్వకేట్..
- పోటీలో 17 మంది అభ్యర్థులు ఉండగా మహిళా అడ్వకేట్ జ్యోతికి అత్యధిక ఓట్లు..
- తన గెలుపుకు సహకరించిన సహచరులకు కృతజ్ఞతలు తెలిపిన జ్యోతి..
- ధారావత్ జ్యోతికి న్యాయవాది వద్దోజు జగన్ అభినందనలు తెలిపారు..

**రంగారెడ్డి జిల్లా, పెన్ పవర్, ఏప్రిల్ 13:** రంగారెడ్డి జిల్లా కోర్ట్ బార్ కౌన్సిల్ అసోసియేషన్ న్యాయవాదుల ఎన్నికల్లో, కార్యవర్గ సభ్యురాలిగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన గిరిజన ఆణిముత్యం.. సూర్యాపేట జిల్లా జమ్మలకుంట తండా దూపాడు గ్రామానికి



ధారావత్ జ్యోతి.. రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ కౌన్సిల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యురాలు..

చెందిన యువ మహిళా న్యాయవాది ధారావత్ జ్యోతికి న్యాయవాది వద్దోజు జగన్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.. రంగారెడ్డి జిల్లా బార్ కౌన్సిల్ అసోసియేషన్ న్యాయవాద ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా న్యాయవాదులు, జమ్మలకుంట తాండ గ్రామవాసులు, ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేశారు.. అదేవిధంగా యువ మహిళా న్యాయవాది జ్యోతి ధరావత్ మాట్లాడుతూ... తన గెలుపులో భాగ్యస్వాములైన సీనియర్ న్యాయవాదులకు, సహచర న్యాయవాద మిత్రులకు, మహిళా న్యాయవాదులకు అందరికీ పేరుపేరునా జ్యోతి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు..

## అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకుపోయేది ఓన్లీ మోడీ మాత్రమే

- మొదటి పేజి తరువాయి

అంబేద్కర్ స్టేడియం నుంచి కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్.. కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహ పాదాలకు నమస్కరించి విగ్రహాన్ని శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..120 దేశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు చేసుకుంటున్నారని అన్నారు. విగ్రహాలను శుద్ధి చేయడం అంటే వారి ఆశయాలను ముందు తరాలకు అందించడమేనన్నారు. 12 మంది ఎస్సీ ఎంపీలను మంత్రులు చేసిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనన్నారు. అలాగే.. దళిత వర్గానికి చెందిన రామ్ నాథ్?ను కోవింద్?ను భారత రాష్ట్రపతిని చేసింది ప్రధాని మోడీనేనన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అడుగడున బాబా సాహెబ్ అంబేద్కర్?ను అవమానించిందని విమర్శించారు. చివరకు అంబేద్కర్ మృత దేహాన్ని కూడా ఢిల్లీలో ఉంచకుండా ముంబాయికి తరలించిన పార్టీ కాంగ్రెస్ అని.. కనీసం పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ఆయన ఫొటో కూడా పెట్టకుండా అవమానించారని ఫైర్ అయ్యారు. నెహ్రూ, ఇందిరా గాంధీకి భారత రత్న ఇచ్చుకున్నారు తప్ప.. అంబేద్కర్?కు భారత రత్న ఇవ్వాలని ఏనాడు కాంగ్రెస్ పార్టీ అనుకోలేదని ఆరోపించారు.

# ఎవరు నేర్పేరమ్మ.. తమ్ముళ్ల ఆవేదన వర్ణనాతీతం.. !

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎవరు నేర్పేరమ్మ.. ఈ కొమ్మకు! అనే పాట సుప్రసిద్ధం. ప్రజలకు బాగా ఎక్కిన పాట కూడా. అయితే.. ఇప్పుడు ఈ పాటనే తమ్ముళ్లు పాడుకుంటున్నారు. రాష్ట్రంలో కూటమి సర్కారు ఏర్పడి 10 మాసాలు అయి పోయినా.. తమను పట్టించుకునే వారే లేకుండా పోయారంటూ. టీడీపీ నాయకులు కలత చెందుతున్నా రు. కొందరైతే ఏకంగా కన్నీరు కూడా పెట్టుకుంటున్నారు. దీనికి కారణం.. క్షేత్రస్థాయిలో జరుగుతున్న రాజకీయాలేనని చెబుతున్నారు.




పైకి అంతా బాగానేఉంది. కానీ.. ఆ సమస్యలు పరిష్కరించేవారే లేకుండా పోయారు%--% అని నూజివీడుకు చెందిన ఓ కీలక నేత మీడియా ముందు వాపోయారు. ఇక, మంత్రులు, ఎమ్మెల్యేల ముందే.. బాహా బాహీకి దిగిన ఘటన.. కర్నూలులో అందరినీ నిశ్చేష్టులను చేసింది. క్షేత్రస్థాయిలో తమ్ముళ్ల వివాదాలు తలకో రకంగా ఉన్నాయి. తమ సమస్యలు చంద్రబాబు చెవిలే వేసేవారు ఎవరు? వాటిని పరిష్కరించేవారు ఎవరు? అంటూ.. నాయకులు తల్లడిల్లుతున్నారు. ఇటీవల ఇద్దరు ముగ్గురు మంత్రులకు క్షేత్రస్థాయిలో పరాభవం ఎదురైంది. వారి మాటను కూడా.. కాదని రెండు వర్గాలుగా చీలిపోయిన తమ్ముళ్లు.. బాహా బాహీకి తిగారు. వీరిని సర్దుబాటు చేయడం నాయకులకే కాదు.. మంత్రులకు కూడా చేతకాకపోవడం గమనార్హం. 10 మాసాలైనప్పటికీ.. తమకుఎలాంటి గుర్తింపు లేకుండా పోయిందని తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి సవిత నియోజకవర్గంలో అయితే.. మరింత ఎక్కువగా ఈ వివాదం నడుస్తోంది. ఇక, ఉమ్మడి కృష్ణాజిల్లాలో టీడీపీ నుంచి జనసేనకు వెళ్లిన ఓ సీనియర్ నాయకుడి నియోజకవర్గంలో టీడీపీ జెండానే ఎగరకుండా చేస్తున్నారన్న ప్రచారం మరింత వివాదంగా మారింది. సదరు ఎమ్మెల్యేకి సౌమ్యుడన్న పేరుంది. కానీ, పార్టీ పరంగా ఆయన ఇప్పుడు జనసేనలో ఉండడంతో టీడీపీ కార్యక్రమాలకు అనుమతులు రాకుండా చూస్తున్నారట. అంతేకాదు.. ఇసుక, మద్యం విషయంలోనూ తన మాటే నెగ్గేలా చూడాలని కూడా.. ప్రయత్నిస్తున్నారు. దీంతో టీడీపీ తమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారు.

## నేపాల్ లో ఒకే ఒక్క బిలియనీర్.. మనోడే



**హైదరాబాద్ పెన్ పవర్:**మన ఇరుగున ఉన్న బుల్లి దేశం నేపాల్. ఈ దేశంలో ఒకే ఒక్క బిలియనీర్ ఉన్నాడు. ఆయన పేరు బినోద్ కుమార్ చౌదరి. ఇందులో ప్రత్యేకత ఏమందంటారా? అక్కడికే వస్తున్నాం. నేపాల్ లో ఉన్న ఏకైక బిలియనీర్ భారత సంతతికి చెందిన వ్యక్తే కావటం విశేషం. అంతేకాదు.. ఆయన చేసే వ్యాపారం మరేంటో కాదు.. న్యూడిల్స్. న్యూడిల్స్ వ్యాపారంతో బిలియనీర్ అయ్యాడా? అంటే.. ఆయన బ్రాండ్ కు ఉన్న ఇమేజ్ అలాంటిది. డిపార్ట్ మెంటల్ స్టోర్లలో కానీ.. ఇన్ స్టెంట్ ఫుడ్ సెక్షన్లలో ప్రముఖంగా కనిపించే వాయ్ వాయ్ నూడుల్స్ బ్రాండ్ ఎవరిదో కాదు.. ఈ పెద్దమనిషిదే. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఈ న్యూడుల్స్ కు ఆయనే అధిపతి. 70 ఏళ్ల వయసున్న ఆయన పుట్టింది నేపాల్ రాజధాని ఖాట్మండులోనే. మార్వాడీ కుటుంబంలో పుట్టిన ఆయన తాత భూరమల్ దాస్ చౌదరి భారత్ లోని రాజస్థాన్ నుంచి నేపాల్ కు వలస వెళ్లారు. తొలుత ఆయన వస్త్ర వ్యాపారం చేసేశారు. ఆయన కుమారుడు.. భూరమల్ దాస్ తండ్రి ఆ దేశంలో మొట్టమొదటి డిపార్ట్ మెంటల్ స్టోర్ ను ఏర్పాటు చేశారు. ఆయనకు సారికతో వివాహమైంది. వారికి ముగ్గురు సంతానం. వారందరికి వ్యాపారాలు ఉన్నాయి. బినోద్ కుమార్ చౌదరి విషయానికి వస్తే.. పలు దేశాల్లో 160కి పైగా కంపెనీలు ఉన్న గ్రూపు (సీజీ కార్ప్ గ్లోబల్) ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఈ కంపెనీ పేరు మీద 120కు పైనే బ్రాండ్లు ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 15 వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ గ్రూప్ కు చెందిందే వాయ్ వాయ్ బ్రాండ్ న్యూడిల్స్. నేపాల్.. భారత్ తో పాటు పలు దేశాల్లో ఈ నూడిల్స్ కు మంచి గిరాకీ ఉంది. ఇక్కడో ఆసక్తికర అంశాన్ని చెప్పాలి. పలు దేశాల్లో ఫేమస్ బ్రాండ్ న్యూడిల్స్ ను ఉత్పత్తి చేసే ఆయన కఠిన శాఖాహారి. కానీ.. ఆయన చికెన్ నూడిల్స్ మాత్రం చాలా ఫేమస్.

నూడిల్స్ వ్యాపారంతో పాటు రియల్ ఎస్టేట్.. విద్య.. ఎలక్ట్రానిక్స్.. ఎనర్జీ.. టెలికాం.. బయోటెక్నాలజీ రంగాల్లో వ్యాపారాలు ఉన్నాయి. అటు వ్యాపారాలతో పాటు ఇటు నేపాలీ కాంగ్రెస్ పార్టీ తరఫు ఎంపీగా వ్యవహరిస్తున్నారు. సంపాదించిన సొమ్మును దానాలు చేయటం కూడా ఆయనకు అలవాటు. 2015లో నేపాల్ ను దారుణంగా దెబ్బ తీసిన భూకంపం నేపథ్యంలో 10వేల ఇళ్లు.. 100 స్కూళ్లను పునర్ నిర్మించేందుకు భారీగా విరాళం ఇచ్చారు. నేపాల్ ఏకైక బిలియనీర్ గా బినోద్ కుమార్ ను చెబుతారు. ఆయన నెట్ వర్త్ రూ.17200 కోట్లుగా చెబుతారు.

# ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్! - "నెరవేరనున్న పేదల సొంతింటి కల"

**హైదరాబాద్ పెన్ పవర్:**దాదాపు 5లక్షల ఇళ్లకు అనుమతులు ఇచ్చిన గత టీడీపీ ప్రభుత్వం – తాజాగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న 1.18 లక్షల ఇళ్లను జూన్ 12 నాటికి పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు గడువు నిర్దేశించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి ఏడాది కానున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

"రోజూ 15సిగరెట్లు, 6 పెగ్గులు ఎంత ప్రమాదమో వారికీ అంతే ప్రమాదం!" – హెచ్చరిస్తున్న పరిశోధనలు



**ఐదు లక్షల ఇళ్లకు అనుమతులు**

గృహ సముదాయాల్లో అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించి, గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేయాలని సీఎం గతంలోనే ఆదేశించారు. 'పేదలకు మంచి ఇళ్లు కట్టించి ఇవ్వాలని సదుద్దేశంతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం చేపట్టింది. ఇతర దేశాల్లోనూ పలు నమూనాలు పరిశీలించి 2014–19 మధ్య టిడ్కో ఇళ్లను ప్రారంభించింది. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఏపీకి 7,01,481 గృహాలు మంజూరు చేయగా రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఇళ్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.

**ప్రభుత్వం మారడంతో**

4,54,706 ఇళ్లకు టెండర్లు పిలిచి, 300, 365, 430 చ.అడుగుల విస్తీర్ణం చొప్పున విభజించి, 3,13,832 ఇళ్ల పనుల్ని ప్రారంభించింది. ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రం తన వాటాగా రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు అందించగా మౌలిక సదుపాయాల కల్పనకు ఒక్కో ఇంటికి రూ.90 వేల చొప్పున ఖర్చు చేశారు. మొత్తం రూ.38 వేల కోట్లతో 7,01,481 గృహాల్ని పూర్తిచేసేలా అప్పట్లో ప్రణాళిక రూపొందించగా ఆ తర్వాత 2019 ఎన్నికల్లో ప్రభుత్వం మారిపోయి వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చింది. టీడీపీ చేపట్టిన ఇళ్లను గాలికొదిలేసిన నూతన ప్రభుత్వం పూర్తయిన ఇళ్లకు మాత్రం పార్టీ రంగులు వేసింది. దాదాపు 2.16 లక్షల గృహాలు మినహా మిగతావన్నీ రద్దు చేసి పేదల సొంతింటి కలపై నీళ్లు చల్లింది.

**కమిషనర్లకు ఆదేశాలు**


తాజాగా కూటమి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల విషయమై ప్రత్యేక దృష్టి సారించింది. బ్యాంకర్ల నోటీసుల నేపథ్యంలో లబ్ధిదారుల ఆవేదనను గుర్తించిన ప్రభుత్వం వెంటనే నిధుల విడుదలకు ఆదేశించింది. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో మున్సిపల్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు.

**లబ్ధిదారుల పేరిట రుణాలు – ఇతరాలకు మళ్లింపు**

జగన్ ప్రభుత్వం చేపట్టిన 2.16 లక్షల గృహాల్లో 2014–19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే 77 వేల గృహాల్ని దాదాపు పూర్తిచేశామని మంత్రి నారాయణ వెల్లడించారు. మరో 64 వేల ఇళ్లు 50 – 75శాతం మేర పూర్తికాగా, ఇంకో 49 వేల గృహాలు 25 – 50శాతం వరకు,

1.20 లక్షల ఇళ్లు 25శాతం లోపు నిర్మాణ దశలో ఉన్నాయని మంత్రి వివరించారు. గత ఐదేళ్లలో నిర్మాణాలన్నీ పూర్తయ్యే అవకాశం ఉన్నా వైఎస్సార్సీపీ ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు. నిర్మాణాలు పునఃప్రారంభించాలంటే రూ.7,517 కోట్లు అవసరమని, పైగా జగన్ ప్రభుత్వం లబ్ధిదారుల పేరిట రుణాలు తీసుకొని ఇతర అవసరాలకు మళ్లించిందని పేర్కొన్నారు. రుణ మారిటోరియం గడువు పూర్తి కావడంతో బ్యాంకులు వాయిదాలు చెల్లించాలని లబ్ధిదారులపై ఒత్తిడి చేస్తున్నాయని, పేదల బ్యాంకు ఖాతాలు ఎన్పీఏలుగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. తాజా పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించడంతో పేదల బ్యాంకు ఖాతాలు ఎన్పీఏ కాకుండా రూ.102 కోట్లు విడుదలకు అంగీకరించారని వెల్లడించారు.

# రాజధాని అమరావతి రైతులపై మరో పిడుగు.. మళ్లీ భూసేకరణ?




**హైదరాబాద్ పెన్ పవర్:**రాజధాని అమరావతి రైతులపై మరో పిడుగు పడింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం మరో ముప్పయి వేల ఎకరాలను సేకరించాలని నిర్ణయించింది. కోర్ కాపిటల్ బయట మరో ముప్పయివేల ఎకరాలను భూమిని సేకరించాలని భావిస్తుంది. రాజధాని భవిష్యత్ అవసరాల కోసం ఈ ముప్పయి వేల ఎకరాలను సేకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. ప్రస్తుతమున్న భూములకు అదనంగా మరో ముప్పయి వేల ఎకరాల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుంది.

**భవిష్యత్ అవసరాల కోసం...**

రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డు, విమానాశ్రయం, రైల్వే లైన్, పారిశ్రామిక సంస్థల కోసం ఈ ముప్పయివేల ఎకరాలను సేకరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇందుకోసం రైతులను ఒప్పించి ముప్పయి వేల ఎకరాలను సేకరించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఇప్పటికే రాజధాని రైతులు 29 గ్రామాల పరిధిలో 32 వేల ఎకరాలను ప్రభుత్వానికి ఇచ్చారు. అందులో మొదటి దశ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఈ పనుల కోసం టెండర్లను పిలిచి ఖరారు చేశారు.

**రైతుల నుంచి సేకరించి...**

ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన తర్వాత పనులు వేగం అందుకున్నాయి. అయితే ప్రస్తుతం ఉన్న 32 ఎకరాలు సరిపోదని భావించిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కోర్ కాపిటల్ బయట వైపు మరో ముప్పయి వేల ఎకరాలను సేకరించేందుకు సిద్ధమయింది. దీంతో రైతుల గుండెల్లో పిడుగు పడినట్లయింది. రైతులను ఒప్పించే బాధ్యత ప్రస్తుతానికి అధికారులపై ఉంచారు. వారికి నచ్చ చెప్పి రాజధాని అమరావతి ప్రాంతంలో ప్లాట్లు ఇస్తామని చెప్పడంతో పాటు రాజధాని అభివృద్ధికి సహకరించాలని కోరనున్నారు. మరి రైతులు ఏ మేరకు సహకరిస్తారన్నది చూడాల్సి ఉంది.

# టన్నెల్ లో తాజా అప్ డేట్ ఏంటంటే ముగింపుకు వచ్చినట్లేనా?




**హైదరాబాద్ పెన్ పవర్:**శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో జరిగిన ప్రమాదంలో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. నేటికి సహాయక చర్యలు ప్రారంభమై 48 రోజులవుతుంది. అయినప్పటికీ ఇప్పటి వరకూ ఆరు మృతదేహాల జాడ మాత్రం తెలియరాలేదు. టన్నెల్ లో పనులు చేయడం కోసం ఉత్తర్ ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి వచ్చిన యాభై మంది కార్మికులతో పాటు ఇంజినీర్లు యాభై మంది లోపలకి వెళ్లారు. అయితే ఆ సమయంలో ప్రమాదం జరగడంతో పాటు పై కప్పు కూలడంతో ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మిగిలిన వారు ప్రమాదం నుంచి తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ఇందులో గురుప్రీత్ సింగ్, మనోజ్ కుమార్ మృతదేహాలు మాత్రమే లభ్యమయ్యాయి.

**పన్నెండు బృందాలు...**

మిగిలిన ఆరుగురి మృతదేహాల కోసం గత కొద్దిరోజులుగా అన్వేషణ కొనసగుతుంది. పన్నెండు సంస్థలకు చెందిన రెస్క్యూ సిబ్బంది మూడు షిఫ్ట్ లలో నిరంతరం పనిచేస్తున్నారు. వీరికి జిల్లా యంత్రాంగంతో పాటు సిబ్బంది కూడా సహకరిస్తున్నారు. ఎలాగైనా మృతదేహాలను వెలికి తీసి బంధువులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. టన్నెల్ లో ఉన్న ప్రమాదకరమైన పరిస్థితులతో పాటు వివిధ రకాల ఆటంకాలు ఎదురవుతుండటంతో అడ్డంకిగా మారుతుందని సహాయక బృందాలు చెబుతున్నాయి. అనేక సమస్యలు నిత్యం ఎదురవుతున్నప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో సహాయక బృందాలు మృతదేహాలు వెలికితీతనే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాయి.

**నిత్యం సమీక్ష చేస్తూ...**

ప్రభుత్వం ఈ ఆపరేషన్ కోసం ప్రత్యేక అధికారిగా శివశంకర్ ను నియమించింది. ఒకవైపు సహాయక బృందాలను సమన్వయం చేసుకుంటూ మరొక వైపు ప్రభుత్వంతో నిత్యం చర్చలు జరుపుతూ తగిన సూచనలు చేస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. అయితే గత మూడు రోజుల నుంచి సహాయక చర్యల్లో వేగం పెరిగినట్లు ప్రత్యేక అధికారి శివ శంకర్ తెలిపారు. ఎంత ఖర్చయినా సరే మృతదేహాలు లభ్యమయ్యేంత వరకూ సహాయక చర్యలు కొనసాగుతాయని తెలిపారు. బంధువులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మృతదేహాలను త్వరలోనే వారికి అప్పగించేందుకు తాము నిరంతరం ప్రయత్నిస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

# మరో రెండు రోజులు వర్షాలు... వడగండ్లతో కూడిన వానలు పడే ఛాన్స్

హైదరాబాద్ పెన్ పవర్:ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మరో రెండు రోజుల పాటు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం లో విస్తరించిన ద్రోణి క్రమంగా విస్తరిస్తుందని, ఉపరితల ఆవర్తనం బలహీన పడిందని తెలిపింది. ఏపీలో నైరుతి దిశగా బలమైన గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో రానున్న రెండు రోజుల పాటు ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని తెలిపింది. మరికొన్ని ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందని కూడా చెప్పింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని హెచ్చరించింది.




**ఈదురుగాలులతో కూడిన...**

ఈదురుగాలులు గంటకు నలభై నుంచి యాభై కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు తేలికపాటి వర్షాలతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే అవకాశముందని చెప్పింది. అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశముందని చెప్పింది. కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశమున్నందున పశువుల కాపర్లు, రైతులు చెట్ల కింద ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. రాయలసీమలోనూ అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. పగలు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, సాయంత్రానికి జల్లులు పడతాయని తెలిపింది.

**తీవ్ర వడగాలులు...**

రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత పెరుగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ చెప్పింది. ఈరోజు ఆంధ్రప్రదేశ్ లోని ముప్పయి మండలాల్లో తీవ్ర వడగాలులు, 67 మండలాలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. నిన్న పల్నాడు జిల్లా రావిపాడులో 43.7 డిగ్రీల గరిష్ట స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయినట్లు అధికారులు తెలిపారు. 119 ప్రాంతాల్లో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు కు పైగా నమోదు అయినట్లు ఏపీ విపత్తు నిర్వహణల సంస్థ తెలిపింది. శనివారం 14 మండలాల్లో తీవ్ర, 68 మండలాల్లో వడగాలులు వీచే అవకాశముందని కూడా చెప్పింది. ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఏపీవిపత్తుల సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ కోరారు.

**రాగల రెండు రోజుల్లో...**

తెలంగాణలోనూ రాగల రెండు రోజుల్లో అనేక జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని చెప్పింది. అయితే తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు మూడు డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశముందని తెలిపింది. ముఖ్యంగా మహబూబాబాద్, సూర్యాపేట్, నల్లగొండ, ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్స్, వరంగల్ , నాగర్ కర్నూల్, నారాయణ పేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశముందని, ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.

## మంత్రులకు చంద్రబాబు సీరియస్ వార్నింగ్.. వారిని వదిలించుకోకపోతే?

హైదరాబాద్ పెన్ పవర్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రుల పేషీలపై ఒక కన్నేసి ఉంచారు. నిరంతరం నిఘా పెట్టారు. మంత్రుల పేషీల్లోని ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లపై ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతో వారిపై చర్యలకు దిగుతున్నారు. నేరుగా ఆయన రంగంలోకి దిగి వారిని తొలగించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్డీపై అవినీతి ఆరోపణలు రావడంతో అతనిని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంటలిజెన్స్ నివేదికలను ఎప్పటికప్పుడు తెప్పించుకుంటూ మంత్రుల పేషీల్లో ఏమాత్రం అవినీతి జరుగుతున్నప్పటికీ వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. కొందరు మంత్రులు హెచ్చరించినా వినకపోవడంతో వారిపై నేరుగా చర్యలకు దిగుతున్నారు.




**గుడ్డిగా నమ్మవద్దని...**

గతంలోనూ హోంమంత్రి వంగలపూడి అనిత పీఏపై ఫిర్యాదులు రావడంతో వెంటనే విధుల నుంచి తొలగించాలని చంద్రబాబు ఆదేశించారు. ఇంకా అనేక మంది మంత్రుల పేషీల్లో ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లు చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న నిఘా సంస్థల నివేదికలతో చంద్రబాబు నాయుడు మంత్రులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. గుడ్డిగా వారిని నమ్మవద్దని, వారిపై ఒక కన్నేసి ఉంచాలని చెబుతున్నప్పటికీ వారిపై ఎక్కువగా ఆధారపడుతున్న మంత్రుల పేషీల్లోనే ఈ రకమైన తతంగం జరుగుతుందని గుర్తించారు. దీంతో మంత్రులకు తెలియకుండానే వారి పేషీల్లోని సిబ్బందిని తొలగిస్తున్నట్లు జీఏడీ నుంచి ఆదేశాలు అందుతుండం విశేషం.

**ఎల్లుండి కేబినెట్ లో...**

ఈ విషయంపై ఎల్లుండి జరిగే మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు మరోసారి మంత్రులకు క్లాస్ పీకే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంత్రులు కేవలం తమ శాఖపైన దృష్టి పెట్టడమే కాకుండా తన పేషీలో ఏ: జరుగుతుందన్నది ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ జాగ్రత్తగా లేకపోతే వారు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తారని చంద్రబాబు కేబినెట్ మీటింగ్ లో గట్టిగా చెప్పనున్నారు. ఇప్పటికే కొందరు మంత్రుల ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన నివేదికలను కూడా మంత్రుల ముందు ఉంచనున్నారు. ఇలా ఉపేక్షించుకుంటూ వెళితే మంత్రులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్న హెచ్చరికలు చంద్రబాబు జారీ చేయనున్నారు. దీంతో ఏ మంత్రులకు క్లాస్ పీకుతారన్నది ఉత్కంఠగా మారింది.

## ప్రియురాలి భర్తను లేపేయాలనుకున్నాడు... కానీ!

**హత్య కుట్రకు దారితీసిన వివాహేతర సంబంధం**

**సుపారీ గ్యాంగ్ తో రూ.20 లక్షలకు ఒప్పందం**

**డబ్బు దగ్గర తేడా రావడంతో హత్య చేయకుండా వదిలేసిన నిందితులు**



హైదరాబాద్ పెన్ పవర్:ఖమ్మం జిల్లాలో వివాహేతర సంబంధం ఒక హత్య కుట్రకు దారితీ సింది. ఒక వ్యక్తి తన ప్రియురాలి భర్తను అడ్డు తొలగించుకోవడానికి సుపారీ గ్యాంగ్తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ వ్యవహారం చివరికి పోలీసుల దృష్టికి రావడంతో నిందితులంతా కటకటాల పాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాము అనే వ్యక్తికి ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉంది. ఆ మహిళ భర్తను చంపేందుకు ఆమెతో కలిసి రాము కుట్ర పన్నాడు. రూ.20 లక్షలకు సుపారీ గ్యాంగ్తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇందుకోసం రూ.5 లక్షలు అడ్వాన్స్ కూడా చెల్లించాడు. సుపారీ గ్యాంగ్ బాధితుడిని కిడ్నాప్ చేసి హత్య చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే, హత్య చేయడానికి ముందు రాముకు ఫోన్ చేసి మిగతా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాము డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో సుపారీ గ్యాంగ్ అతడిని చంపకుండా వదిలివేశారు. అంతేకాకుండా బాధితుడి వద్ద ఉన్న కొంత డబ్బు, బంగారాన్ని దోచుకున్నారు.

ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. హత్యకు ఒప్పందం చేసుకున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి ఆయుధాలు, రూ.90 వేల నగదు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన ఖమ్మం జిల్లాలో కలకలం రేపింది.

## ట్రంప్ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ ప్రకటన

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వయసు 78 ఏళ్లు**

**తాజాగా హెల్త్ చెకప్ చేయించుకున్న ట్రంప్**

**పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించిన డాక్టర్ షాన్ బార్బరెల్లా**

**20 పౌన్లు బరువు తగ్గి ఫిట్ గా ఉన్నారని వివరణ**

హైదరాబాద్ పెన్ పవర్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంగా ఉన్నారని ఆయన వైద్యుడు వెల్లడించారు. 78 ఏళ్ల వయసులో ఉన్న ట్రంప్ తాజాగా వార్షిక వైద్య పరీక్షలు చేయించుకున్నారు.మేరీలాండ్‌లోని వాల్టర్ రీడ్ జాతీయ సైనిక వైద్య కేంద్రంలో ట్రంప్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ఫలితాలను శ్వేతసౌధం విడుదల చేసింది. అధ్యక్షుడిగా, కమాండర్ ఇన్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించడానికి ఆయన పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని నేవీ కెప్టెన్ డాక్టర్ షాన్ బార్బబెల్లా తెలిపారు. ట్రంప్ చురుకైన జీవనశైలి ఆయన ఆరోగ్యానికి దోహదం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.అంతేకాకుండా 2020లో నిర్వహించిన వైద్య పరీక్షలతో పోలిస్తే ట్రంప్ 20 పౌన్లు బరువు తగ్గినట్లు వైద్యుడు తెలిపారు. గతంలో 244 పౌన్లుగా ఉన్న ఆయన బరువు ప్రస్తుతం 224 పౌన్లకు తగ్గిందని నివేదికలో వెల్లడించారు. డొనాల్డ్ ట్రంప్ తరచూ సమావేశాలు, బహిరంగ ప్రదర్శనలు, గోల్ఫ్ ఈవెంట్‌లలో పాల్గొంటారని ఆయన వైద్యుడు తెలిపారు. జూన్ 14న ట్రంప్ 79వ పుట్టినరోజు జరుపుకోనున్నారు.

## అనకాపల్లి బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు.. ఎనిమిది మంది మృతికి కారణమిదే




**హైదరాబాద్ పెన్ పవర్:**అనకాపల్లిలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. జిల్లాలోని కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే సమాచారం ఇవ్వడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వచ్చి అక్కడ మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేశారు. గాయపడిన వారకిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మరికొందరిని విశాఖ కేజీహెచ్ కు తరలిస్తున్నారు.

**సామర్లకోటకు చెందిన వారిగా...**

మృతులు ఎక్కువగా తూర్పు గోదావరి జిల్లా సామర్లకోటకు చెందిన వారిగా గుర్తించారు. మృతులను అప్పికొండ తాతబాబు, సంతరాతి గోవింద్, దాడి రామలక్ష్మి, దేవర నిర్మల, పురం పాప, గంపిన వేణుబాబు, శానవెల్లి బాబూరావు, చదలవాడ మనోహర్ లు గా గుర్తించారు. వీరు బాణసంచా కేంద్రం తయారీలో పనిచేయడానికి వచ్చి మరణించారని పోలీసులు ప్రాధమికంగా తెలిపారు. కోటరవుట్ల మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గల కారణం బాణాసంచా తయారు చేస్తున్నప్పుడు మంటలు చెలరేగడంతో పెద్దయెత్తున పేలుడు జరిగిందని తెలిపారు. పేలుడు దెబ్బకు ఆ ఇల్లు కుప్పకూలి పోయిందన్నారు.

**పేలుడు జరిగిన సమయంలో...**

పేలుడు జరిగిన సమయంలో మొత్తం అక్కడ పదిహేను మంది కార్మికులు పనిచస్తున్నారు. ఇక్కడ బాణాసంచాలు తయారు చేయడం ఎన్నోఏళ్ల నుంచి వస్తున్నప్పటికీ సరైన నిబంధనలు పాటించలేదని తెలుస్తోంది. పనిచేస్తున్న కార్మికుల భద్రతకు యాజమాన్యం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని ప్రాధమికంగా నిర్ణయించారు. ఇక్కడ తయారయ్యే తారాజువ్వలు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్దయెత్తున కొనుగోలు చేస్తుంటారని చెబుతున్నారు. గాయపడిన వారిలోమరో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు.

## ఓర్వకల్లు డీఆర్డీవో కేంద్రంలో అత్యాధునిక లేజర్ ఆయుధ పరీక్ష... అగ్రరాజ్యాల సరసన భారత్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీలోని కర్నూలు జిల్లా ఓర్వకల్లులో భారత రక్షణ రంగ పాటవాన్ని ఇనుమడింపజేసే అత్యాధునిక లేజర్ ఆయుధ పరీక్ష జరిగింది. ఇక్కడి డీఆర్డీవో కేంద్రంలో నేడు కీలక ఆయుధ పరీక్షలు చేపట్టారు. 30 కిలోవాట్ల లేజర్ ఆధారిత ఆయుధ వ్యవస్థను ఉపయోగించి డ్రోన్ లను కూల్చివేసే పరీక్షలు నిర్వహించారు. ఫిక్స్ డ్ వింగ్ ఎయిర్ క్రాఫ్ట్ లు, మిస్సైళ్లు, డ్రోన్లను ఈ లేజర్ ఆయుధంతో కూల్చివేయడం ఈ పరీక్ష ముఖ్య ఉద్దేశం. లేజర్ కిరణం తాకగానే, లక్ష్యంగా ఉన్న వస్తువు కాలి బూడిదైంది. ఈ పరీక్ష సక్సెస్ కావడంతో భారత్... అమెరికా, చైనా, రష్యా దేశాల సరసన చేరింది. ఈ పరీక్ష విజయవంతం కావడంతో భారత రక్షణ వర్గాల్లో హర్షం వ్యక్తమైంది. ఈ పరీక్ష తాలూకు వీడియోను డీఆర్డీవో తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది.

## తగ్గింది కూసింత.. పెరిగింది కొండంత..

# మళ్లీ షాకిచ్చిన బంగారం ధరలు

**హైదరాబాద్ పెన్ పవర్:**బంగారం ధరలు నిత్యం పెరుగుతూనే ఉంటాయి. ఎందుకో తెలియదు కానీ.. పసిడి ధరలు మాత్రం మార్కెట్ నిపుణుల అంచనాలకు కూడా ఎప్పుడూ అందవు. ఇటీవల కాలంలో బంగారం ధరలు పూర్తిగా పతనమవుతాయని పెద్దయెత్తున ప్రచారం జరిగింది. పది గ్రాముల బంగారం ధర యాభై ఐదు వేల రూపాయకు చేరుకుంటుందని నిపుణులు చెప్పారు. కానీ అందులో నిజానిజాలు ఎలా ఉన్నా ఇప్పుడు మాత్రం బంగారం ధరలు మాత్రం అమాంతంగా పెరిగి వినియోగదారులకు షాక్ కు గురి చేస్తున్నాయి. తగ్గడం మాట అలా ఉంచి పెరగకూడదని భావించే పరిస్థితికి వచ్చింది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా అదే స్థాయిలో పరుగులు పెడుతున్నాయి.




**పెళ్లిళ్ల సీజన్ కావడంతో...**

ఇక పెళ్లిళ్ల సీజన్ కావడంతో ధరలు దిగి వచ్చే అవకాశం లేదని పెరుగుతున్న రేట్లను బట్టి ఇట్టే చెప్పవచ్చు. ఇక వచ్చేకాలమంతా పెళ్లిళ్ల సీజన్ కావడంతో ధరలు మరింతగా పెరుగుతాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి. శుభకార్యాలకు, పెళ్లిళ్లకు తప్పనిసరిగా బంగారం, వెండి కొనుగోలు చేయడం సంప్రదాయంగా వస్తుండటంతో వాటి ధరలను అదుపు చేయడం ఎవరి వల్లా కాదు. గత కొద్ది రోజులుగా ధరలు పెరుగుతూనే ఉన్నాయి. తగ్గింది కొంతే అయితే పెరిగింది మాత్రం కొండంత అన్నట్లుగా బంగారం పరిస్థితి ఉంది. దీంతో కొనుగోలు దారులు బంగారం కొనుగోలు చేయాలంటేనే భయపడిపోతున్నారు. తమకు అవసరానికి సరిపడా కొనుగోలు చేయడం అలవాటు చేసుకున్నారు.

**ధరలు అదుపులో లేక...**

బంగారం ఇప్పుడు ధరలు అందుబాటులో లేకపోవడంతో అమ్మకాలు దారుణంగా పడిపోయాయని వ్యాపారులు లబోదిబోమంటున్నారు. ఈ స్థాయిలో బంగారం ధరలు ఎన్నడూ పెరగలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. పది గ్రాముల బంగారం ధర 96 వేల రూపాయలకు చేరువలో ఉంది. కిలో వెండి ధర లక్షా పది వేల రూపాయలకు చేరుకుంది. ఈరోజు దేశంలో బంగారం ధరలు పెరిగాయి. వెండి ధరల్లో కూడా పెరుగుదల కనిపించింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో బంగారం, వెండి ధరలు ఉదయం ఆరు గంటలకు నమోదయిన ధరలు ఇలా ఉన్నాయి. అయితే మధ్యాహ్నానికి ధరలు మరింత పెరగొచ్చు. తగ్గొచ్చు. స్థిరంగా కొనసాగవచ్చు. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 87,700 రూపాయలుగా నమోదయింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 95,670 రూపాయలుగా కొనసాగుతుంది. కిలో వెండి ధర 1,10,000 రూపాయలుగా ట్రెండ్ అవుతుంది.

# బెట్టింగ్ కోసం అప్పు- తీర్చమన్నందుకు హత్య!

**హైదరాబాద్ పెన్ పవర్:**పశ్చిమ గోదావరి జిల్లాలో సంచలనం సృష్టించిన వ్యాపారి హత్య కేసును పోలీసులు ఛేదించారు. కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో మార్చి 26వ తేదీన జరిగిన హత్యకేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్?కి తరలించారు. కొవ్వూరు డీఎస్పీ జి. దేవకుమార్ తెలిపిన వివరాలు ప్రకారం, పోలవరం మండలం పెద్దవం గ్రామంలో సచివాలయ సర్వేయర్గా చేస్తున్న శ్రీనివాస్ అదే ప్రాతంలో ఉంటున్న వ్యాపారి పెండ్యాల ప్రభాకర్ వద్ద గత ఏడాది డిసెంబర్లో రూ. 2 లక్షల 40 వేలు అప్పుగా తీసుకున్నాడు. ఆ అప్పును తీర్చాలని కొంతకాలంగా వ్యాపారి ప్రభాకర్, శ్రీనివాస్?పై ఒత్తిడి తెచ్చాడు. అయితే బెట్టింగులు, తదితర వ్యసనాలకు అలవాటు పడిన శ్రీనివాస్ అప్పు తీర్చే పరిస్థితి లేకపోవడంతో ఎలాగైనా ప్రభాకర్ ను హత్య చేయాలని నిశ్చయించుకున్నాడు. దీంతో అప్పు తీర్చవలసిన అవసరం లేదని భావించాడు. పథకం ప్రకారం వ్యాపారి ప్రభాకర్కు ఫోన్చేసి కలిసి మాట్లాడాలని చెప్పడంతో దొమ్మేరులోని నీరుకొండ శేషగిరిరావుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్ తోటలో కలిశారు. ఇద్దరు మాట్లాడుతూ ఉండగానే శ్రీనివాస్ తనతో పాటు తెచ్చుకున్న కత్తితో ప్రభాకర్?పై విచక్షణారహితంగా దాడి చేశాడు. చివరికి ప్రభాకర్ మృతి చెందాడని నిర్ధారించుకున్నాక మృతుడి చేతికి ఉన్న బంగారు కడియం,



నాలుగు బంగారు ఉంగరాలు తీసేందుకు శ్రీనివాస్ ప్రయత్నించాడు. అవి ఎంతకీ రాకపోవడంతో చేతిని నరికి తన బ్యాగ్?లో వెసుకోని తీసుకెళ్లాడు. అలాగే మృతుడి మెడలో ఉన్న బంగారు గొలుసును కూడా శ్రీనివాస్ తన వెంట తీసుకెళ్లాడు. సంఘటన స్థలానికి మరో ఇద్దరు : అనంతరం శ్రీనివాస్ తన స్నేహితులైన అంకోలు జగదీష్, నోముల ప్రవీణ్ కుమార్?లకు ఫోన్?చేసి సంఘటన స్థలానికి రమ్మని చెప్పడంతో బైక్?పై వచ్చిన ఇరువురితోపాటు, శ్రీనివాస్ అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. దీంతో ముగ్గురు నిందితులు పోలీసులకు చిక్కారు. వీరి నుంచి 31.8 గ్రాముల బరువుగల బంగారు గొలుసు, 4.9 గ్రాములు బరువు గల బంగారు ఉంగరం, నేరంకి ఉపయోగించిన బైక్?లు, మూడు సెల్ ఫోన్లు, ఆయుధాల్ని స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన ఆభరణాలను జగదీష్, ప్రవీణ్ కుమార్?లు వివిధ బ్యాంకుల్లో తాకట్టు పెట్టడంతో వాటిని రికవరీ చేయాల్సి ఉంది. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని డీఎస్పీ దేవకుమార్ అభినందించారు.

# ఆ శాఖలో అన్నింటా 'ఖాళీ'లే - అంతా ఇబ్బందే!



**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలో పరిపాలనలో కీలకమైన రెవెన్యూ శాఖను సిబ్బంది కొరత వేధిస్తోంది. ప్రధానంగా మండలాల స్థాయిలో 1317 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో కార్యకలాపాలు మందకొడిగా సాగుతున్నాయి. తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, డిప్యూటీ ఎమ్మార్వోలు (రీ-సర్వే), సీనియర్ అసిస్టెంట్/రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కేడర్లలో పోస్టులు చాలావరకు ఖాళీగా ఉన్నాయి.

అధికారికంగా మంజూరైన 6019 పోస్టులకు 1317 ఖాళీగా ఉండడంతో చాలావరకు తహసీల్దారు కార్యాలయాల్లో ఇంఛార్జ్?ల పాలన కొనసాగుతోంది. దీంతో రెవెన్యూ కార్యకలాపాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. గత వైఎస్సార్సీపీ హయాంలో వేళ్లూనుకుపోయిన భూ, ఇతర సమస్యలపై కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. చాలా జిల్లాల్లో దరఖాస్తులు సకాలంలో పరిష్కారానికి నోచుకోవడం లేదు.

దీనిపై తాజాగా నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అసైన్డ్ భూముల ఫ్రీహోల్డ్, అర్హులకు ఇళ్ల పట్టాల పంపిణీ, అక్రమంగా నిషిద్ధ జాబితాలో ఉంచిన ప్రైవేట్ భూములను తప్పించడం, భూ ఆక్రమణల నిరోధ చర్యలు మండలాల కేంద్రంగానే జరగాల్సి ఉన్నాయి. కానీ సిబ్బంది కొరత ప్రతిబంధకంగా మారుతోంది. ఈ క్రమంలో పోస్టుల భర్తీపై హైకోర్టు నుంచి స్పష్టత వచ్చేలోగా సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల పదోన్నతులపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ కలెక్టర్లకు ఆదేశాలిచ్చింది.ఏ జిల్లా చూసినా అంతే : మండలాల్లో రెగ్యులర్ ఎమ్మార్వోలు లేరు. దీంతో రీసర్వే కోసం నియమితులైన డిప్యూటీ తహసీల్దార్లు, తాత్కాలిక డిప్యూటీ తహసీల్దార్లు, సీనియర్ అసిస్టెంట్ కేడర్‌లో ఉన్న వారు ఇంఛార్జ్ ఎమ్మార్వోలుగా కొనసాగుతున్నారు. తహసీల్దారు పోస్టుల కేడర్ స్ట్రెంత్ 937 కాగా ప్రస్తుతం 734 మంది మాత్రమే పనిచేస్తున్నారు.తూర్పుగోదావరి జిల్లాలో 19 మండలాల్లో 8, విశాఖ జిల్లాలో 20కు 10, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 22కు 10, కాకినాడ జిల్లాలో 21కు 9 మంది ఇంఛార్జ్ తహసీల్దార్లు ఉన్నారు. రాయలసీమ ఉమ్మడి నాలుగు జిల్లాల్లో ఏకంగా 75 శాతం పోస్టుల్లో ఇంఛార్జ్?లున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో 32 మండలాలు ఉన్నాయి. అక్కడ సుమారు పదిమంది మాత్రమే శాశ్వత ప్రాతిపదికన ఉన్నారు. రీ-సర్వే అవసరాల కోసం మాత్రమే సీనియర్ అసిస్టెంట్లలో కొందర్ని డిప్యూటీ తహసీల్దార్లుగా నియమించారు. వీరిలో కొందరు ఇంఛార్జ్?లుగా వ్యవహరిస్తున్నారు. ఇంకొందరు కలెక్టర్ కార్యాలయాల్లో, సబ్-కలెక్టర్ కార్యాలయాల్లో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు. ఈ కారణంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది తగ్గిపోతున్నారు.సీనియార్టీ జాబితా వివాదం హైకోర్టుకు : ఎమ్మార్వో పోస్టులను సర్కార్ నేరుగా భర్తీ చేయదు. ఏపీపీఎస్సీ ద్వారా డిప్యూటీ తహసీల్దార్లుగా నియమితులైన వారు, జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్, ఆపై డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతిపై వచ్చినవారితో మాత్రమే భర్తీ చేయాలి. ఇలా ర్యాంకుల ఆధారంగా ఉద్యోగోన్నతులు పొందేవారు, నేరుగా నియామకమైన వారికి మధ్య తహసీల్దారు పోస్టుల కేటాయింపుపై రూపొందించిన సీనియార్టీ జాబితా వివాదం హైకోర్టుకు చేరింది. డిప్యూటీ ఎమ్మార్వో పోస్టుల్లో కేడర్ స్ట్రెంత్‌ను పెంచడం సమస్యకు బీజం పడేలా చేసింది.ఇరువర్గాలూ ధర్మాసనాన్ని ఆశ్రయించడంతో తుదితీర్పు వచ్చేంత వరకు తదుపరి పదోన్నతులు లేకుండా హైకోర్టు 2023 మేలో స్టే విధించింది. అప్పటి నుంచి పదోన్నతులు ఆగాయి. క్షేత్రస్థాయిలో పోస్టుల ఖాళీల ప్రభావం తీవ్రంగా ఉన్నందున స్టే తొలగించేలా చూడాలని అడ్వొకేట్ జనరల్‌కు సర్కార్ తాజాగా లేఖ రాసింది. మరోవైపు రెవెన్యూ శాఖ ఇరువర్గాలతో సంప్రదింపులు జరిపి, ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని తీసుకొని హైకోర్టుకు నివేదిస్తే సమస్యకు పరిష్కారం త్వరగా లభించే అవకాశం ఉంది. హైకోర్టు స్టే ఇచ్చిన సమయంలోనే గత వైఎస్సార్సీపీ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఉంటే పరిస్థితులు చేజారేవే కావు.

## ఆదివారం .. తిరుమలలో అన్నికంపార్ట్ మెంట్లు నిండిపోయి భక్తులు బారులు తీరి




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆదివారం .. తిరుమలలో అన్నికంపార్ట్ మెంట్లు నిండిపోయి భక్తులు బారులు తీరితిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఆదివారం కావడంతో అత్యధిక సంఖ్యలో భక్తులు తిరుమలలో బారులు తీరారుతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఆదివారం కావడంతో అత్యధిక సంఖ్యలో భక్తులు తిరుమలలో బారులు తీరారు. కంపార్ట్ మెంట్లన్నీ భక్తులతో నిండిపోయాయి. బయట వరకూ క్యూ లైన్ విస్తరించి ఉండటంతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు భక్తులు ఇబ్బంది పడకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. బయట క్యూ లైన్ లో వేచి ఉన్న భక్తులకు అన్న ప్రసాదాలు, మజ్జిగ, మంచినీటిని పంపిణీ చేస్తున్నారు. భక్తులు ఎండ వేడికి తట్టుకునేలా తిరుమల దేవస్థానం అధికారులు అన్ని రకాలుగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

**ఫలితాలు విడుదల కావడంతో...**

ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల కావడంతో ఎక్కువ మంది ఆంధ్రప్రదేశ్ నుంచి విద్యార్థులతో పాటు తల్లి దండ్రులు తిరుమలకు వచ్చి మొక్కులు చెల్లించుకునేందుకు బారులు తీరారు. తిరుమల వీధులన్నీ గోవింద నామ స్మరణలతో మారుమోగుతున్నాయి. అన్న ప్రసాదం కేంద్రం వద్ద కూడా భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. లడ్డూ తయారీల కేంద్రం వద్ద కూడా భక్తుల తాకిడి ఎక్కువగా ఉండటంతో అదనపు కౌంటర్లను ఏర్పాటు చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు భక్తులు కోరినన్ని లడ్డూలను అందచేస్తున్నారు.

**అన్ని కంపార్ట్ మెంట్లు నిండిపోయి...**

ఈరోజు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు భక్తులతో నిండిపోయాయి. బయట ఎంబీసీ వరకూ క్యూ లైన్ విస్తరించి ఉంది. ఉచిత దర్శనం క్యూ లైన్ లోకి ఉదయం ఏడున్నర గంటలకు టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తులకు శ్రీవారి దర్శనం పద్దెనిమిది నుంచి ఇరవై గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు చెబుతున్నారు. టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు ఆరు గంటలకు పైగానే సమయం పడుతుంది. మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టికెట్లు కొనుగోలు చేసిన భక్తులకు మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. నిన్న తిరుమల శ్రీవారిని 72,923 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 35,571 మంది భక్తులు తమ తలనీలాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.33 కోట్ల రూపాయలు వచ్చిందని అధికారులు తెలిపారు.

## తెలంగాణలో కార్చిచ్చు... నిర్మల్ జిల్లాలో తగలబడుతున్న అడవులు



**హైదరాబాద్ పెన్ పవర్:**నిర్మల్ జిల్లా కడెం మండలం లక్ష్మీపూర్ గ్రామ శివారు అటవీ ప్రాంతంలో కార్చిచ్చు అంటుకుంది. దీంతో అడవిలో ఉవ్వెత్తున మంటలు ఎగసిపడ్డాయి. దీంతో పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోవడం, అడవిలో చెట్లు, ఆకులు పూర్తిగా ఎండిపోవడం కారణంగా మంటలు అంటుకున్నట్లు భావిస్తున్నారు. కార్చిచ్చుతో పెద్దఎత్తున చెట్లు దగ్ధమయ్యాయి. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మంటలు విస్తరిస్తున్నాయి. అధికారులకు స్థానికులు సమాచారం అందించినా ఇంతవరకు స్పందించలేదని చెబుతున్నారు. ఈ కార్చిచ్చు గురించి ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ఢిల్లీలో ఈదురుగాలుల బీభత్సం..కూలిన ఇంటిగోడ..మహిళ మృతి.. సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. బలమైన ఈదురుగాలులతో సిటీలోని పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి పడ్డాయి. మధు విహార్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఆరంతస్తుల భవనం గోడ కూలి స్థానికులపై పడింది. దీంతో నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళపై సిమెంట్ రాళ్లు పడటంతో అక్కడికక్కడే మృతిచెందింది. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్సకోసం గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించారు. ఈదురు గాలులకు గోడకూలి పడుతున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో మధు విహార్ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఆరంతస్తుల భవనం గోడ కూలింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి.ఢిల్లీలో సంభవించిన ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.విద్యుత్ వైర్లపై చెట్ల కొమ్మలు విరిగిపడటంతో సిటీలో చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడిందని టాటా పవర్ ఢిల్లీ డిస్ట్రిబ్యూషన్ అధికారులు తెలిపారు.శనివారం నాడు కూడా ఢిల్లీలో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. భారీగా దుమ్ము తో కూడిన ఈదురుగాలులు సంభవించడంతో ఢిల్లీ విమానాశ్రయంలో దాదాపు 450 విమానాలు ఆలస్యంగా నడిచాయి. ఢిల్లీ ఎయిర్ పోర్టులో శుక్రవారం కూడా విమానాల రాకపోకలకు దుమ్ము తుఫాను అంతరాయం కలిగింది. ఉత్తర ఢిల్లీలో అకస్మాత్తుగా వాతావరణం మారిన తర్వాత ఎయిర్ ఇండియా తమ ప్రయాణీకులకు అలెర్ట్ జారీచేసింది. భారీ ఉరుములు ,ఈదురు గాలులు ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో విమానాల రాకపోకలను ప్రభావితం చేశాయి. ఢిల్లీ నుండి వచ్చే కొన్ని ఎయిర్ ఇండియా విమానాలు దారి మళ్లించారు కొన్ని ఆలస్యం నడిచాయి.

## అసోంలోనూ వక్ఫ్ వ్యతిరేకంగా నిరసనలు.. పోలీసులపై రాళ్ల దాడి



హైదరాబాద్ పెన్ పవర్:వక్ఫ్ వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. గత కొద్దిరోజులుగా బెంగాల్?లో భారీ ఎత్తున ఆందోళనలు జరుగుతుండగా..తాజాగా అవి అసోంకు అంటుకున్నాయి. ఆదివారం (ఏప్రిల్ 13) అసోంలోని సిల్చార్ లో హింస చెలరేగింది. ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ చెలరేగింది. ఆందోళనకారులు పోలీసుల పైకి రాళ్లు రువ్వారు.మూకలను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా సిల్చార్ లో దాదాపు 400 మంది నిరసనలు చేపట్టారు. ఇటీవల అమలులోకి వచ్చిన చట్టాన్ని నిరసిస్తూ సిల్చార్ లోని బెరెంగా ప్రాంతంలో వందలాది మంది ఎటువంటి అనుమతి లేకుండా వీధుల్లోకి వచ్చారని పోలీసులు తెలిపారు. సుమారు 300నుంచి -400 మంది రోడ్డును దిగ్బంధించి ఆందోళన చేపట్టారు. నిరసనకారులు నల్ల జెండాలు ప్రదర్శించి, బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన కారులను క్లియర్ చేసే క్రమంలో వారిలో కొందరు పోలీసులపై రాళ్ళు రువ్వారు. జనసమూహాన్ని చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చిందని పోలీసులు చెబుతున్నారు. అసోం లో హింసాకాండ ప్రభావిత ప్రాంతాలలో సిల్చార్‌లోని చమ్రగుడం, బెరెంగా, పాత లఖీపూర్ రోడ్ ప్రాంతాలు ఉన్నాయి. అయితే ఇప్పటివరకు ఎవరిని అరెస్ట్ చేయలేదని, ఈ ప్రాంతాల్లో పరిస్థితి అదుపులో ఉందని పోలీసులు తెలిపారు.

## తిరుమల శ్రీవారికి తలనీలాలు సమర్పించిన పవన్ భార్య అన్నా కొణిదల




హైదరాబాద్ పెన్ పవర్:ఏపీ డిప్యూటీ సీఎం, సినీ నటుడు పవన్ కళ్యాణ్ భార్య అన్నా కొణిదల తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ వరాహ స్వామి వారి దర్శనం చేసుకుని అనంతరం పద్మావతి కళ్యాణ కట్టలో భక్తులందరితో పాటు అన్నా కొణిదల తలనీలాలు సమర్పించుకున్నారు.ఆదివారం సాయంత్రానికి తిరుమలకు చేరుకున్న అన్నా కొణిదల ముందుగా గాయత్రి సదనంలో టీటీడీ ఉద్యోగుల సమక్షంలో డిక్లరేషన్ పత్రాలపై సంతకం చేశారు. సోమవారం వేకువజామున సుప్రభాత సేవలో పాల్గొని తిరుమల శ్రీవారిని పవన్ భార్య దర్శించుకుంటారు. సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో తమ కుమారుడు మార్క్ శంకర్ సురక్షితంగా బయటపడటంతో స్వామి వారిని దర్శించుకొని అన్నా కొణిదల మొక్కులు చెల్లించుకున్నారు.సింగపూర్?లో పవన్, అన్నా కొణిదెల కుమారుడు మార్క్ శంకర్?కు (ఏప్రిల్ 8) అగ్ని ప్రమాదంలో గాయాలయ్యాయి. స్కూల్?లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో శంకర్? గాయపడ్డాడు. మంటల ధాటికి శంకర్ చేతులు, కాళ్లకు గాయాలు అయిన సంగతి తెలిసిందే. ఊపిరితిత్తుల్లోకి పొగ దూరడంతో అస్వస్థతకు గురయ్యాడు. మార్క్ శంకర్ కోలుకోవడంతో పవన్ కళ్యాణ్, అన్నా కొణిదెల కొడుకును తీసుకుని ఆదివారం హైదరాబాద్?కు చేరుకున్నారు.

## ఆరెంజ్ అలర్ట్ : రెండు రోజులు ఈ జిల్లాల్లో ఎండలు దంచికొడతాయి.. ఈ జిల్లాలకు మాత్రం చల్లటి వాన కబురు

హైదరాబాద్ పెన్ పవర్::తెలంగాణలో వాతావరణం గంట గంటకూ మారిపోతుంది. ఉదయం చల్లగా అనిపించినా మధ్యాహ్నం లోపు ఎండలు దంచి కొడుతున్నాయి. బయటకు వెళ్లాలంటే భయపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సాయంత్రం లోపే మళ్లీ వాతావరణం చల్లబడుతోంది. ఒక్కసారిగా ఈదురు గాలులు, మేఘాలతో వర్షాకాలాన్ని తలపిస్తోంది. గత కొన్ని రోజులుగా బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాతావరణం మిశ్రమంగా కనిపిస్తోంది. అయితే రానున్న రెండు రోజులు ఎండలు మరింత మండనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.




రానున్న రెండు రోజులు రాష్టానికి ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది వాతావరణ శాఖ. సోమ, మంగళవారం (ఏప్రిల్ 14,15) ఎండలు దంచి కొట్టనున్నాయని, పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ చేశారు అధికారులు. సాధారణం కంటే రెండు మూడు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు. ఇవాళ, రేపు (ఆది, సోమ వారం) వడ గాల్పులు వీచే అవకాశం ఉండడంతో హెచ్చరికలు జారి చేశారు. మధ్యాహ్నం 11 నుండి 3 గంటల మధ్య బైటికి రావద్దని imd (India Meteorological Department) సూచించింది. నిన్న (శనివారం) ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో రానున్న రెండు రోజులు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో అక్కడక్కడ వడ గాల్పులు వీచే అవకాశం ఉంది. ఈరోజు (ఆదివారం) అదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల్, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు అధిక ఎండలతో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో 40 నుండి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరించారు.

**పలు జిల్లాలకు వర్ష సూచన:**

బంగాళాఖాతంలో కొనసాగుతున్న ద్రోని, చక్రవాకపు ఆవర్తనంతో పాటు అధిక ఎండల తో ఏర్పడుతున్న క్యుమిలో నింబస్ మేఘాల కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీతో వేగంతో వీస్తాయని చెప్పారు. పలు జిల్లాల్లో ఈదురు గాలులతో, ఉరుములు మెరుపులతో వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. (ఆదివారం) ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాలలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు (సోమవారం) ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని, జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## ఆ మాటలు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయ్.. కుమారుడి హెల్త్ కండిషన్?పై పవన్ కల్యాణ్ బిగ్ అప్డేట్

హైదరాబాద్ పెన్ పవర్:అగ్ని ప్రమాదంలో గాయపడ్డ తన చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితిపై ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక ప్రకటన చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టిన పవన్.. తన కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని.. గాయాల నుంచి కోలుకుంటున్నాడని పేర్కొన్నారు. మార్క్ శంకర్ క్షేమాన్ని ఆకాంక్షించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. క్లిష్ట సమయంలో వారి సందేశాలు, ప్రార్థనలు తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయన్నారు. సింగపూర్?లో తన కుమారుడు అగ్ని ప్రమాదంలో గాయపడ్డాడని తెలిసిన వెంటనే.. ప్రత్యేక చొరవ చూపి సింగపూర్?లో చికిత్సకు సహకరించిన ప్రధాని మోడీ, పీఎంవో కార్యాలయ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా, ఈ నెల (ఏప్రిల్) 8వ తేదీన సింగపూర్లో సమ్మర్ క్యాంప్?కు వెళ్లిన పవన్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదంలో గాయపడ్డ విషయం తెలిసిందే.



అగ్ని ప్రమాదంలో కాళ్లకు, చేతులకు గాయాలు కావడంతో పాటు ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో మార్క్ శంకర్? అస్వస్థతకు గురి కాగా సింగపూర్?లో చికిత్స అందించారు. కుమారుడికి ప్రమాదం జరిగిందని తెలియగానే పవన్ తన షెడ్యూల్ ఉన్నఫలంగా క్యాన్సిల్ చేసుకుని ఫ్యామిలీతో కలిసి సింగపూర్ వెళ్లారు. మార్క్ శంకర్ ఆరోగ్యం కాస్త కుదుటపడటంతో వైద్యులు డిశ్చార్జ్ చేశారు.దీంతో కుమారుడిని పవన్ కల్యాణ్ ఇండియాకు తీసుకొచ్చారు. భార్య అన్నా లెజినోవా, కుమారుడితో కలిసి సింగపూర్ నుంచి బయలుదేరిన పవన్ ఆదివారం (ఏప్రిల్ 13) ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి నేరుగా హైదరాబాద్?లోని నివాసానికి వెళ్లారు. ఎయిర్ పోర్టులో పవన్ స్వయంగా గాయపడ్డ కుమారుడిని ఎత్తుకుని నడిచారు. పవన్ కల్యాణ్ వస్తున్నాడని తెలియడంతో అభిమానులు పెద్ద ఎత్తున ఎయిర్ పోర్టు వద్దకు చేరుకున్నారు. అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్ స్వల్ప గాయాల నుంచి బయటపడటంతో మెగా ఫ్యామిలీ, పవన్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.